605) లలిత

ప|| తెలిసినవారి కింతా దేవుడై యుండు | కలడన్నచోట హరి గల డటుగాన ||

చ|| అందు నిందు బోయి శ్రీహరిని వెదకనేల | బొందితోడిరూపులెల్లా బొరి నతడే |
కొందరిలో నుండి ఇచ్చు గోరినట్టియీవులెల్ల | కొందరిలో మాటలాడు గొందరిలో నగును ||

చ|| లోన వెలి జూచి పరలోకము వెదకనేల | యేనెలవైన వైకుంఠ మెదుట నదె |
పూని వొకచోట నెండ పొడచూపు నక్కడనే | నానినవెన్నెల గాసు నానారీతులౌను ||

చ|| చొక్కి చొక్కి యానందసుఖము వెదకనేల | మక్కువ దా శాంతుడైతే మతిలో నదె |
యెక్కువతో శ్రీవేంకటేశ్వరుదాసుడ నైతి | వొక్కడే మాకన్నిటికి నొడయడై నిలిచి ||